# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 2 ఫిబ్రవరి, 2019.

**అమెరికాలో తెలుగు విద్యార్ధులకు న్యాయ సహాయం అందించాలి.**

ఉన్నత విద్య కోసం అమెరికాలోని పలు యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన తెలుగు విద్యార్ధులను నకిలీ యూనివర్సిటీలో చేరారనే ఆరోపణలతో అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. అమెరికాలోని డెట్రాయిడ్‌లో పోలీసు అధికారుల అదుపులో ఉన్న తెలుగు విద్యార్ధులకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే న్యాయ సహాయం అందించాలని సిపిఐ(యం) కోరుతున్నది.

ఈ వివాదంలో మొత్తం 600 మంది భారత విద్యార్ధులు ఇబ్బందులు పడుతున్నారు. తెలుగు రాష్ట్రాలలో బి.టెక్ పూర్తి చేసి అనంతరం 2 సంవత్సరాల ఎం.ఎస్. కోర్సు చేయడానికి అమెరికా యూనివర్సిటీల్లో ప్రవేశాలు పొందుతున్నారు. కొందరు విద్యార్ధులకు అక్కడి నిబంధనలు తెలియక చిక్కుల్లో పడుతున్నారు. అమెరికాలో చదువు పూర్తి చేసిన తరువాత ఆ యూనివర్సిటీ అనుమతితో 3 సంవత్సరాలు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపిటి) క్రింద ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంది. అయితే ఆ యూనివర్సిటీలకు ప్రభుత్వ గుర్తింపు, చదువుతున్న కోర్సులకు ఓపిటి వర్తించే అంశాలపై అవగాహన లేకపోవడంతో విద్యార్ధులు మోసపోతున్నారు.

నకిలీ యూనివర్సిటీలపై చర్యలు తీసుకోకుండా విద్యార్ధులు నకిలీ వీసాలు పొంది తమ దేశంలో అక్రమంగా ఉంటున్నారని అమెరికా ఆరోపించడం తగదు. కొంత మంది దళారుల చేతుల్లో భారత విద్యార్ధులు మోసపోయారు. నేరానికి యూనివర్సిటీలే బాధ్యత వహించాలి తప్ప విద్యార్ధులు కాదు. ఈ విషయాన్ని విధాన పరంగా పరిశీలించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విద్యార్ధులకు న్యాయ సహాయం అందించాలని, వారిని దేశానికి తిరిగి రప్పించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి